మధ్యాహ్నం వేడికి నగరం కొంచెంగా ఇబ్బంది ఫీలయినా రోడ్లు మాత్రం ఖాళీగా లేవు. ఎండని ఎదిరించి జనం పనులు చేసుకుంటూనే వున్నారు.

ఇంకా మాట్లాడితే, బస్సులు ఆటోలు, స్కూటర్లు, పాదచారులు ఇవన్నీ కలిపి వేడి తీవ్రత మరింత ఎక్కువ అనిపిస్తోంది.

నాకాశ్చర్యం... జనం ఎండ వేడిని పట్టించుకోనట్లే ఎవరి పనుల్లో వాళ్లు నడుచుకుంటూనో, వాహనాలమీదనో, బస్సుల్లోనో పోతూనే వున్నారు. గ్రీష్మం నగరాన్ని జయించలేకపోతూంది.

నా నెత్తిమీద నీరసంగా చప్పుడుచేసే ఫ్యానులోంచి వేడిగాలి కిందికి ప్రసారం అవుతోంది. సమయం ఒకటిన్నర. ఇక 'దవాఖాన' మూసేసి ఇంటికి పోయే సమయం ఆసన్నమయింది.

వూరిబయట ఒక చిన్న కాలనీలో క్లీనిక్ నాది. పొద్దున్న, సాయంత్రం ఇక్కడికి వచ్చి "వైద్యం" చేసి డబ్బులు సంపాదించే వృత్తి. అంటే నేను డాక్టర్‌ని అని వేరే చెప్పాలా? ఈ మహానగరపు వైద్య సౌధంలో ఓ చిన్న ఇటుకరాయిని అని కూడా అనచ్చా? అంటే ఓ చిన్న డాక్టర్‌ని అన్నమాట!

ఎదురుగా ఓ చిన్న పోర్టబుల్ టీవీలో 'నిర్భయ' ఛానెల్ నుంచి వార్తలు చదివే అమ్మాయి ఇక ఇంతటితో వార్తలు సమాప్తం. మళ్లీ రేపెప్పుడో కలుసుకుందాం అంటోంది.

ఎక్కువగా పేషంట్లులేని రోజు ఎక్కువగా ఆదాయంలేని ఉదయం.... ఇంటికిపోయి, ఈ ఎండకి కొంచెంసేపు విశ్రమించి... మళ్లీ ఆరుగంటలకల్లా రావాలి.

భిక్షపతి 'సార్' అంటూ లోపలికి వచ్చాను.

నల్లగా, పొట్టిగా, మాసిన తెల్ల అంగీ, నీలం రంగు ప్యాంటు వేసుకున్నాడు. జుట్టు రేగిపోయి వుంది. కళ్లలో నీడలు, కంటి రెప్పలక్రింద చారలు.


ఇతను నా దగ్గర పనిచేస్తున్నాడు. మళ్లీ ఇంటిదగ్గర కూడా కొద్దిగా చిన్న చిన్న పనులు చేస్తుంటాడు. ఇంట్లోనే వెనక ఒక చిన్న రేకుల షెడ్డులో మకాం.

భిక్షపతికి ఇరవై రెండేళ్లుంటాయి. ఎక్కడో సిద్ధిపేటనుంచి చదువుకోసం సిటీకి వచ్చి ఇప్పుడు ఉద్యోగం కోసం వేటలో వున్నాడు.

భిక్షపతి బి.ఏ. పాసయ్యాడంటే నమ్మలేం.

# భిక్షు

డా॥చిత్తర్వు మధు



# ముత్యమంతా పసుపు

పసుపును ఓ మసాలాగానే కాకుండా, ఔషధగుణాలున్న మందులా కూడా వాడుకోవచ్చు. పదార్థాలకు రంగు తేవటంతోపాటు, రోగనివారకంగా పని చేస్తుంది. కడుపులోని గడబిడలను తొలగించి, జీర్ణవ్యవస్థను క్రమబద్ధం చేస్తుంది. రక్తశుద్ధి చేసి, చర్మహృదయరోగాలు నివారించే శక్తి గలది పసుపు.

నడుము నొప్పితో బాధ పడుతున్నవారు, ఒక తులం పచ్చిపసుపు కొమ్ములు, ఒక తులం తేనె కలిపి ఇరవై రోజుల పాటు ఉదయం, సాయంకాలం సేవిస్తే ఉపశమనం కలుగుతుంది.

మీగడ, తేనెలతో పసుపు కలిపి ముఖానికి రాసుకుంటే నల్లని చర్మం రంగు తేరుతుంది.

శిరోభారం, నీరసం, ఏదో తెలియని ఆరాటం వుంటే, రాత్రి పడుకోబోయేముందు వేడి మేకపాలలో 3 గ్రాములు పసుపుపొడి, 6 గ్రాములు తేనె కలిపి, ఒక నెల తీసుకుంటే సమస్య పోతుంది.

శరీరంలో ఏ భాగంలోనైనా దెబ్బ తగిలి వాపు, రక్తం గడ్డ కట్టడం జరిగితే, పసుపులో సున్నం కలిపి ఉడికించి కాస్త వేడిగానే దెబ్బ తగిలిన చోట పట్టు వేస్తే బాధ, వాపు తీసేస్తాయి.

పదునైన వస్తువు తగిలిన చోట పసుపు వేసి కాస్త ఒత్తి పట్టుకుంటే రక్తస్రావం ఆగిపోతుంది.

పిల్లల కడుపులో నులిపురుగులుంటే పసుపురసంలో తేనె కలిపి పది రోజుల పాటు తాగించాలి.

జలుబు వల్ల ముక్కు విపరీతంగా కారుతున్నప్పుడు, నేతిలో వేయించిన సైంధవలవణం, మిరీయాలను, పచ్చిపసుపుతో కలిపి రుబ్బి ఉదయం, సాయంకాలం తీసుకోవాలి.

చెమటకాయులు, గుల్లలు, కురుపులు వగైరా ఇబ్బంది పెడుతున్నప్పుడు పసుపు కలిపిన లడ్డూలు తినాలి. చెమటకాయులు ఎక్కువగా వుంటే ఒళ్లంతా పసుపు రాస్తే ఉపశమిస్తాయి.



అదే కాదు, అతను ఐ.టి.ఐ. ట్రైనింగ్ కూడా అయ్యాడు. కానీ ఉద్యోగం దొరకడం లేదు.

భిక్షపతి ఎంత కష్టపడి చదువుకున్నాడో నాకు తెలుసు. నేను మొదట చూసినప్పుడు మా యింట్లో న్యూస్‌పేపరు వేసే పిల్లాడుగా పరిచయం అయ్యాడు. రోజూ ఉదయం ఆరుగంటలకి పేపరు ఇళ్లల్లో వేసుకుంటూ తిరిగే అతను ఓరోజు ఇంటిముందు దిగాలుపడి సైకిల్ ఆపుకుని చెట్టుకుందే కూర్చుని ఉండిపోవడం చూశాను. అప్పుడే వాకింగ్ చేసి తిరిగివస్తున్నాను. అతని ముఖంలో దైన్యం, నిస్సహాయతా ఎందుకో నాకు అతన్ని పలకరించేట్లు చేశాయి.

"ఏం లేదు సారూ, ఒంట్లో మంచిగ లేదు." అని వెళ్లిపోబోతున్నాడు.

"ఆగు" అని ఆపాను.

"నీకు జ్వరం వస్తే నన్ను అడగొచ్చు కదయ్యా పద చూసి మందులిస్తా." అని ముందుగది తెరిచి నాలుగు క్రోసిన్ మాత్రలు తీసి ఇచ్చా.

"ఏమిస్తారు నీకు" అని అడిగా,

అతను నిజానికి పేపరు వేసే కుర్రాడు కాదు. బి.ఏ. చదువుతున్నాడని తెలిసి ఆశ్చర్యపోయాను. నెలకి 175 రూపాయలిస్తే రోజు ఒక గంట ఇల్లిల్లు తిరిగి పేపరు వేస్తున్నాడు. మధ్యాహ్నం కాలేజీలో బి.ఏ. చదువుతాడు. తెలుగు మీడియం. నిజానికి అతను ఏం చదువుతున్నాడో కానీ, ఈ నగరంలో వేషభాషలు, ఇంగ్లీషు మాటలూ, బాగుంటే కాని విలువలేని పరిస్థితిలో ఇతనికి భవిష్యత్తు ఏముంటుంది అని అప్పుడే అనిపించింది.

"కాలేజీల చదివితే 'బి.సి' కాబట్టి స్కాలర్‌షిప్ వస్తుంది" అందుకే కాలేజీకి వెళ్తున్నాను. పల్లెటూరునుంచి నగరం వచ్చి దూరపు చుట్టాలింట్లో వుంటే వాళ్లు తిండిపెట్టి నీడ ఇచ్చినందుకు ప్రతిఫలంగా ఇంటి పనులన్నీ చేయించుకుంటున్నారు. ఉదయం పేపరు వేయగా వచ్చిన డబ్బులు, స్కాలర్‌షిప్ డబ్బు ఇదే ఆదాయం. ఈరోజు ఏదో చెప్పిన పని సరిగా చేయలేదని ఆ ఇంటివాళ్లు బైటకి పొమ్మని కోపంగా అతని సామానంతా బయటకి విసిరేశారట.

అదీ అతని ప్రస్తుత దైన్య పరిస్థితికి కారణం.

నాకు జాలివేసింది బాధ కలిగింది. 'నాకు కూడా ఒక పని చేసే కుర్రాడు కావాలి. రోజూ పొద్దున్న, సాయంత్రం రెండుగంటలు పనులు చేసిపెట్టు, మధ్యాహ్నం చదువుకో, ఈ ముందుగదిలో వుండు. తర్వాత ఉద్యోగం వచ్చినాక పోదువుగాని' అనేశా.

దాంతో భిక్షపతి మా ఇంట్లో చేరిపోయాడు.

కాని జాలీ, దయవున్న ఆర్థిక సూత్రాలు నిర్దాక్షిణ్యమైనవే. నా దగ్గర పని ఏం వుంటుంది? నేనిచ్చేజీతం మరో ఏడొందలు, పేపరువేయడం, స్కాలర్‌షిప్ డబ్బు అన్నీ బాగానే వున్నా వీటికి ఎదుగుదల లేదు. జీవితంలో 'పైకి' రావడానికి సరిపోదు.

భిక్షపతికి ఎలాగోలా బిఏ అయిపోయింది. ఇప్పుడు ఉద్యోగం వేటలో వున్నాడు. అతని ఏకైక స్వప్నం ఏదయినా బ్యాంక్‌లోకాని, 'గవర్నమెంట్'లో కాని ఉద్యోగం. కనీసం బంట్రోతుగా అయినాసరే. ఉద్యోగం రాగానే 'లగ్గం' (పెళ్లి) పెట్టుకుంటా సారూ! అనేశాను. మీరు కూడా చెప్పండి సారూ, ఎవరికైనా, ఎక్కడికైనా సరే పోతా, ప్యూనుద్యోగం అయినా సరే బ్యాంకులో అయితే చాలు!"

బ్యాంక్‌లో ప్యూన్ వుద్యోగం, ఆ తర్వాత 'లగ్గం' పెట్టుకోవడం ఇదే భిక్షపతి స్వప్నం.

భిక్షపతి నోరు తెరిచి ఏదో చెబుతున్నాడు. "సారూ, మన దగ్గరికి వస్తూ పోతుంటాడు, దామోదర్ శేఠ్...."

"ఏమయింది చెప్పు భిక్షపతీ ఫోన్ కానీ చేశాడా ఏమిటి?" అన్నా.

"కాదు సార్, ఆయన పెద్ద బ్యాంక్ పెట్టిండంట, ధనలక్ష్మి కోపరేటివ్ బ్యాంక్ అని,

వివేక్‌పురి కాలనీలో..."

"అయితే..."

"సారూ, ఆళ్లు ఉద్యోగాలిస్తున్నారంట, క్యాషియర్ అయితే, లక్షంట, ప్యూన్ అయితే డెబ్బై వేలంట సారూ, మధ్య బ్రోకర్ చెప్పిండు."

"ఇవన్నీ నమ్మక భిక్షపతీ, బ్రోకర్ పైసలు మధ్యలో మింగేసి నీకు తర్వాత మొండి చేయి చూపిస్తే ఏం చేస్తావు... అయినా నీకు డెబ్భై వేలెక్కడివి?

"లగ్గం కుదుర్చుకున్న సారూ, పెండ్లి పీటల మీదే కట్నం డెబ్భై వేలు ఇవ్వాలని మాట్లాడుకున్నా సార్, సిద్ధిపేట. పక్కనే, గంగాపూరే పిల్ల వూరు."

"అయితే ఆ పైసలన్నీ తీసుకొచ్చి ప్యూన్ ఉద్యోగం కోసం సమర్పిస్తానంటావ్, నీకేమన్నా పిచ్చి పట్టిందా ఆ డబ్బు బ్యాంక్‌లో దాచుకోవచ్చు. లేదా చిన్న వ్యాపారం ఏదయినా పెట్టుకోవచ్చు."

"నాకు ఉద్యోగం కావాలి సార్, ఈ బ్యాంక్ చాలా మంచిదంట, రెండేళ్లు పనిచేస్తే, రిజర్వు బ్యాంక్ పర్మీషన్ రాగానే ఉద్యోగాలు పర్మనెంట్ అయిపోతాయంట."

"నీ ఖర్మ! అలాగయితే ఆ బ్రోకర్‌కి, ఉద్యోగం, వచ్చినాకే పైసలిస్తానని చెప్పు! ముందు ఇయ్యక!"

"అలాగ ఒప్పుకోవడంలే సారూ, ముందు పైసలు ఇచ్చేయాలంట ఓ నెలకు ఆర్డరిస్తాడంట!"

"ఇది నమ్మలేం, భిక్షపతీ, తర్వాత పైసలు పోయి వుద్యోగం రాకపోతే డెబ్బైవేలకి మునిగిపోతవ్! ఉద్యోగం మరొకటి చూసుకోవచ్చులే, చేతికొచ్చిన పైసలు మధ్యవర్తులకి, దళారీలకి పెట్టబోక!" అని హితవు చెప్పబోయాను.

"అందుకే సారూ, మీరయితే సాయంజేస్తరని, దామోదర్ శేర్‌కి డైరక్ట్‌గా, మీరడగండి సార్! డెబ్బైవేలు ఖచ్చితంగా ఇచ్చేస్తా ప్యూన్ ఉద్యోగం వేపిచ్చేయండి చాలు!"

ధర్మసంకటంలో పడ్డాను. గ్లోబలైజేషన్, ఆర్థిక పురోగతి, సరళీకరణ విధానాలు. ఈ నేపథ్యంలో... కొత్త కోఆపరేటివ్ బ్యాంకులు వస్తున్నాయి. అయినా కానీ వుద్యోగాలకి ఇబ్బందే. దానికి 'లంచం' లేదా దానిపేరు ఏదయినా కానీ 'ముడుపు' చెల్లించాలి.

"చెల్లిస్తే ఏం, ఓ జీవితం నిలబడుతుంది కదా! అతని కల నెరవేరుతుంది సిటీలో, బ్యాంకులో వుద్యోగం! పెళ్లి చేసుకుంటాడు, బి.ఏ. కాబట్టి మెల్లిగా క్లర్కు కూడా అవ్వచ్చు... ఈ రోజుల్లో ఉద్యోగాలకి డబ్బులివ్వడం మామూలే కదా.

"కానీ,.... ఉద్యోగం ఇవ్వడానికి డబ్బులడిగేవాడు మనకి వాడు జీతం ఇచ్చేదేముంటుంది. నీదేం బ్యాంకు? ఇదేం పద్ధతి? దీనివల్ల ఏం లాభం? వాళ్లకి ఆ మాత్రం డబ్బులు లేకపోతే బ్యాంక్ ఎలా పెట్టారు?"

"అందరూ అలాగే ఇస్తున్నారు సారూ, క్యాషియర్, క్లర్కు, బంట్రోత్తు అందరికీ పైసలు ఇచ్చి వచ్చిన కొలువులే".

"సరే భిక్షపతీ, దామోదర్ శేర్ ఇంటికి వెళ్లి మాట్లాడతా, ఆయన మన పేషంటే కదా, బీపీ, షుగరూ అన్నీ వున్నాయి. పైగా నీకు క్వాలిఫికేషనుంది, డబ్బులిస్తున్నావు. ఎందుకివ్వడు? ఏదీ ఆయన "ఎడ్రస్ వట్రా" అని అడిగా. ఓ మంచిపనికోసం కాస్త అవినీతిని ప్రోత్సహిస్తే ఏం అని నా మనసులో సమాధానపడ్డా!



### పట్టు వదలని విక్రమార్కుడు

ఇంకెవరో కాదు, బాడీఖాన్ సల్మానే! ఇటీవల సన్‌సుయి అవార్డుల సందర్భంగా స్టేజీ షో ఇవ్వవలసివచ్చింది. తన మేకప్ వాన్. ఐశ్వర్యారాయ్ వాన్‌కు పక్కనే వుండటం చూశాడు. అంతే, అతనిలో కసి రేగింది. తన మ్యూజిక్ సిస్టమ్‌ను బయటికి తెచ్చేసి ఫుల్ సౌండ్ పెట్టేసి, డాన్సు ప్రాక్టీస్ మొదలెట్టేశాడు. పాపం, అతను అక్కణ్నించి కదిలేదాకా, తన వాన్‌లోనే అరెస్టయిపోయి వుండిపోయిందట ఐశ్!

నా డైరీలో చాలామంది ముఖ్యమైన వ్యక్తుల నెంబర్ల మధ్య దామోదర్ శేర్ నంబరు దొరికింది. ఆయన చాలా పెద్దమనిషి. అంటే చాలా బిజీ మనిషి. ఓ పట్టాన దొరకలేదు.

ఎవరైనా ఉదయం ఏడుగంటలకి ఇంటి దగ్గర గ్యారంటీగా దొరుకుతారు కాబట్టి మర్నాడు ఏడుగంటలకి ఫోను చేశాను. నాపేరు చెప్పుకున్నాను.

"నమస్తే డాక్టర్ సాబ్, బాగున్నారా? చెప్పండి విశేషాలు."

"నమస్తే శేర్‌గారూ, మీ ఆరోగ్యం అంతా బావుంది కదా! కులాసాయే కదా!" అసలు నేను పేషంటు ఇంటికి ఫోను చేసి బాగోగులు కనుక్కోవడమే ఒక అరుదైన విషయం. ఇప్పుడు కార్యార్థినై వెళుతున్నాను కాబట్టి సహజంగానే నా గొంతులో కొంత ప్రాధేయత ధ్వనించిందేమో.

"బాగానే వున్నా డాక్టర్, చెప్పండి ఇంకేం విశేషాలు ఈ మధ్య మా లక్ష్మి ఆలయంలో పూజలవీ సంతర్పణలనీ బిజీగా వున్నాం. అదీగాక ఈ రాజకీయాల్లో ప్రవేశం రాబోయే ఎలక్షన్లు వీటితో తీరిక లేకుండా పోయింది. ఎప్పుడో వచ్చి 'చెకప్' చేయించుకుంటాను ఒకసారి".

అవును దామోదర్ శేర్! ఆ మధ్య పెద్ద రాజకీయపార్టీలో చేరబోతున్నావనీ వార్తలు వచ్చాయి. ఆయన సపోర్టర్లు చిన్న కార్లు, లారీలతో పెద్ద ర్యాలీ నిర్వహించారు. ఆరోజు నాకు గుర్తుంది. నేను నా స్కూటర్‌తో ట్రాఫిక్ జామ్‌లో చిక్కుకున్నాను కాబట్టి.

"దామోదర్‌గారూ! ఓ చిన్న సాయం గురించి ఫోన్ చేశా, మిమ్మల్ని కలుసుకోవచ్చా ఎనిమిది గంటలకి రావచ్చా?"

"రండి డాక్టర్ సాబ్! తప్పక రాంబాగ్‌లో చౌరస్తా దగ్గరనే వుంది మా ఇల్లు. ధనలక్ష్మి ఎంటర్‌ప్రైజెస్ అని బోర్డుంటుంది రండి."

ఎనిమిది గంటలకల్లా ఆయన ఇంట్లో డ్రాయింగ్ రూమ్‌లో వున్నాను. ఖరీదైన తివాచీలమీద మరింత ఖరీదైన సోఫాలు. ఉదయం ఎండెక్కకపోయినా ఏసి వేశారు. ఓ పక్కన వినాయకుడి బొమ్మ దగ్గర అగరొత్తులు వెలుగుతున్నాయి. అసలు ఆ భవంతి గేటు కూడా మంచి దర్జాగా నల్లటి పూచలు బంగారు రంగు నగిషీలతో మెరిసిపోతోంది. ఆవరణలో ఒక టాటాసుమో, ఒక మారుతీవేన్, మరొక ఏక్సెంట్‌కారు నిలబెట్టి వున్నాయి. లాన్స్‌లో పచ్చగడ్డికి ఒక గొట్టంతో నీటిని చిమ్ముతున్నారు. కాంపౌండు వాలుకు కూడా ఖరీదైన గ్రానైట్ రాళ్లు

పొదగబడ్డాయి.

నా ఇంటి ఖరీదు ఈగేటు కాంపౌండు వాలుకి సమానం అవుతుందమో అని నాకు సందేహం కలిగింది.

ముందు టీ వచ్చింది. ఆ తర్వాత, దామోదర్ శేఠ్ హాల్లోకి ప్రవేశించాడు "నమస్తే నమస్తే డాక్టర్ సాబ్" అంటూ.

నేను లేచి నిలబడి నమస్తే పెట్టాను. ఇంత గొప్పమనిషి ధనవంతుడూ, పలుకుబడి కలిగినవాడు. నాలాంటి చిన్న డాక్టర్ దగ్గర పేషెంటుగా వస్తాడని వూహించలేకపోయాను. తెల్లగా, లావుగా, పొడుగ్గా ఆజానుబాహువు. తెల్ల పంచే గ్లాస్కో లాల్చీ నుదుట విబూధి గీతల మధ్య ఎఱ్ఱ కుంకుమబొట్టు. వల్చటి లాల్చీలోంచి మెడలో రుద్రాక్షలు కనిపిస్తున్నాయి.



ఆమాటా ఈ మాటా అయ్యాక అసలు విషయంలోకి వచ్చాను.

"మీరు ధనలక్ష్మీ బ్యాంక్ పెట్టారని విన్నాను సార్".

"ఔనవును డాక్టర్ సాబ్, అప్పుడే సంవత్సరం కావొస్తోంది కదా! మనదే బ్యాంకు?" నవ్వాడు. ఇదికాక ఆయనకి లక్డికాపూల్‌లో హోటళ్లు రెండూ, ఆర్.టి.సి.ఎక్స్ రోడ్డులో సినిమాహాలూ, వూరి బయట ఒక వైన్ డిస్టెలరీ, డిస్ట్రిబ్యూషన్ ఇవన్నీ వున్నాయని ఆయన మాటల్లో అప్పటికే చెప్పారు.

"నా దగ్గర ఓ బీదకుర్రాడు పనిచేస్తున్నాడు. పాపం, చాలా మంచివాడు. బి.ఏ. చదివాడు. వుద్యోగం దొరకడం లేదు. మీ బ్యాంక్‌లో ఏదయినా చిన్న వుద్యోగం ఇప్పిస్తే..."

"అరెరే, దానికేం డాక్టర్ సాబ్, ఇవాళ రేపు ఎంట్రన్స్ టెస్ట్ లేందే వుద్యోగాలివ్వరాదని ఆర్.టి.సి., గవర్నమెంటూ మొత్తుకుంటుంటాయి. ఓ నెలలో పరీక్షపెడతాం! అప్లై చేయమనండి. మెరిట్ లిస్ట్ ప్రకారం ఇచ్చేస్తాం."

నాకు కొంచెం 'కంగారె'త్తింది. "అంత తెలివితేటలున్నవాడు కాదు సార్, పల్లెటూరు, తెలుగు మీడియం, కాంపిటీటివ్ పరీక్షల్లో నెగ్గుకురాలేడు... మీరేమనుకోకపోతే ... మామూలుగా మీకివ్వాల్సిందేమో ఇప్పించేస్తాను. కనీసం ఫోర్తు క్లాసు బంట్రోతుద్యోగం అన్నా ఇప్పిస్తే..."

"అంటే మీ వుద్దేశ్యం?" ఆయన ముఖంలో కొంచెం అప్రసన్నత... తొంగిచూసింది.

"ఏం లేదు, ఏదో వ్యూను పోస్టుకి కొంత పైకం యాభైవేలనుంచి తీసుకుంటున్నారట కదా! అది నేను ఇప్పించేస్తాను" కావాలని కొంచెం 'బేరం' తగ్గించి మొదలుపెట్టాను.

"నో నో డాక్టర్ సాబ్ అలాంటిదేమీ లేదు! నౌకరీలకి పైసలు తీసుకునే ప్రశ్నే లేదు. మెరిట్ అంటే మెరిటే; ఎంప్లాయిమెంట్ ఎక్చేంజీనంబరుండాల. పరీక్ష రాయాల. ఆ ప్రకారమే ఇస్తాం."

"అవన్నీ విన్నాను సార్. ఆపైన కొంచెం ఇలా డబ్బు కూడా కట్టాలని విని ఆ కుర్రాడు అడిగితే వచ్చినా..."

"అదేం లేదు, డాక్టర్ గారూ. మీరు కూడా ఇలాంటి పనులు ప్రోత్సహిస్తే ఏం బాగుంటుంది చెప్పండి. రూల్సు అంటే రూల్సే. పోటీపరీక్ష, మెరిట్ లిస్ట్ తప్పనిసరి. ఆఖరికి నా స్వంత కొడుకు మన బ్యాంక్‌లో వుద్యోగం కోసం దరఖాస్తు పెట్టినా సరే, ఆ పద్ధతి ప్రకారం రావాల్సిందే. అతన్ని పరీక్ష రాయమనండి. చూద్దాం."

కొద్దిగా సిగ్గుగా అనిపించింది. ఎప్పుడూ మన ఆదర్శాలు, ప్రిన్సిపుల్స్ మాట్లాడే నేను ఈయన దగ్గర కొంచెం చిన్నబోవాల్సి వచ్చింది.

పోటీ పరీక్ష అంటే భిక్షపతి తట్టుకోలేడు. ఇంచుమించు అవకాశాలు శూన్యం. అన్ని వందలమందిలో ఆ పది వుద్యోగాలలో ఇతనికేం వస్తుంది!

"అంతేనంటారా?" లేచి నిలబడ్డాను.

"మరి అంతే కదా డాక్టర్! మన పద్ధతుల్లో మార్పు లేదు. బయట బ్రోకర్లు ఏవేవో అంటుంటారు వినబోకండి!"

ద్వారం దాకా వచ్చి గంభీరంగా సాగనంపాడు.

... అలా ఆ ప్రయత్నం విఫలమయ్యింది. చిన్నబోయిన భిక్షపతికి ఇంటికిపోయి అదే చెప్పాను. "పోనీలే నీ డబ్భైవేలు మిగిలాయి అనుకో, ఆ పరీక్షరాయి

## కోతి పుండు బ్రహ్మరాక్షసి

అయిందట. ఇటీవల ఐశ్వర్యారాయ్‌కు జరిగిన హెయిర్ లైన్ ఫ్రాక్చర్ ఇప్పుడు మల్టీపుల్ ఫ్రాక్చర్‌గా మారిందంటున్నారు బాలీవుడ్ జనం. 'ఖాకీ, క్యోం, హోగయా న?, చోఖేర్ బాలీ, బాజీరావ్‌మస్తానీ, బ్రైడ్ అండ్ ప్రెజ్యుడిస్, ఇన్వేడర్స్' వగైరా చిత్రాలన్నీ ఆగిపోయాయి అర్ధంతరంగా. 'ఇన్వేడర్స్' చిత్రానికి 35 కోట్లు ఖర్చు పెడుతున్న నిర్మాత గొల్లుమంటున్నాట్ట. ఇంతా చేసి నాలుగు వారాల తరువాత ఐశ్ కోలుకుని తిరిగొచ్చేసరికి, హీరోలు అమితాభ్ బచ్చన్, వివేక్ ఒబెరాయ్, తుషార్ కపూర్, అక్షయ్ కుమార్ల డేట్లు దొరుకుతాయో, లేదోనని అందరికీ చింత పట్టుకుంది.

చూద్దాం."

00000

కాలచక్రం గిర్రున తిరిగింది. మరో మూడు వేసవులు వెళ్లిపోయాయి.

భిక్షపతి స్వప్నం నెరవేరలేదు. అంటే బ్యాంకులో ప్యూన్ మాత్రం కాలేకపోయాడు. కాని మరో వుద్యోగం దొరికింది. మరో వదిహేనువందలు దొరుకుతున్నాయి. పొద్దున్న నుంచి సాయంత్రందాకా కష్టపడి పనిచేస్తున్నాడు. నెలకి మూడువేలు కళ్లజూస్తాడు. అందుకనే 'లగ్గం' కూడా పెట్టుకుని భార్యని తీసుకువచ్చి మన రేకులషెడ్డులోనే కొత్త కాపురం మొదలుపెట్టాడు.

ఈ వేసవికాలం ఈరోజు మరీ వేడిగా వుంది. ఎప్పటిలానే ఆదాయంలేని ఉదయం. మధ్యాహ్నం. ఒంటిగంటకి వేడిని జయించలేక నీరసంగా తిరుగుతున్న సంకా నా నెత్తిమీద?

ఈరోజు త్వరగా ఇంటికిపోయి పడుకుందాం అని లేచినిలబడ్డాను.

గభాలున తలుపు తెరుచుకుంది. భిక్షపతి! అతను ఉదయం తొమ్మిదిగంటలకే తన వుద్యోగానికి వెళ్లిపోతాడు. ఇప్పుడు నాదగ్గర పనిచేయడం లేదు. ఓ గంట వుండి తర్వాత ఆ వెట్టిచాకిరీలోకి వెళ్లిపోయి ఎప్పుడో రాత్రి తొమ్మిదిగంటల తర్వాత ఇంటికి చేరుతుంటాడు.

'ఏం భిక్షపతీ, ఈరోజు శలవా ఏమిటి? ఇలా వచ్చావ్' అన్నా.

'ముందు టీవీ పెట్టండి సార్' అన్నాడతను. అంటూనే నా ఎదురుగ్గా క్లీనిక్‌లోవున్న నలుపు తెలుపు టీవీ ఆన్ చేశాడు.

"నిర్భయా" ఛానెల్‌లో అమ్మాయి వార్తలు చదువుతోంది.

"మరో కో ఆపరేటివ్ బ్యాంక్ దివాలా? వందలమంది కస్టమర్లని నిరాశకి గురిచేస్తూ ధనలక్ష్మి బ్యాంకు తలుపులు మూసేసింది. అయితే ఈసారి పోలీసు శాఖ త్వరగా అప్రమత్తమయింది. లెక్కలు తారుమారు చేయకముందే బ్యాంకుడైరక్టర్లందర్నీ అరెస్ట్ చేయడం జరిగింది!"

సీన్ కట్ అయి, పోలీస్ వ్యాన్‌లోకి ఎక్కుతున్న పెద్దమనుషులు దృశ్యంలోకి వచ్చారు. అందరిలో అభాసుపాలవుతామనేమో వాళ్లు వుత్తరీయాలు ముఖాలమీద కప్పుకుని వ్యాన్ ఒక్కొక్కరు ఎక్కుతున్నారు.

"అడుగోసార్ దామోదర్ శేఠ్!" అన్నాడు భిక్షపతి ఉత్సాహంగా.. ఆ మూడో ఆయనే! నెత్తిన గుడ్డేసుకుని వ్యాన్ ఎక్కుతున్నాడు చూడు!"

## రవీన సహృదయం

ఒకప్పుడు తనతో ప్రేమాయణం నడిపి, వదిలేసి వెళ్లిపోయిన యాక్షన్ హీరో అక్కీ అనే అక్షయ్ కుమార్‌ను మనస్ఫూర్తిగా క్షమించేసి అతనితో మళ్లీ 'ఆన్' చిత్రంలో నటిస్తున్నది రవీనాటండన్. ఒక అభిమాని ఇదేమిటని అడిగితే, "గతాన్ని మరిచిపోయి చాలా కాలమైంది. ఇవాళ అక్కీ, టీనా (అక్షయ్ భార్య ట్వింకిల్) నా స్నేహితులు. అక్కీ వాళ్ల బాబు ఫోటోలు చూపించాడు. బాబు చాలా ముద్దుగా వుంటాడు తెలుసా?" అంటూ మురిసిపోతూందిట. పైగా. "ఇప్పుడు ఇద్దరం కలిసి స్టేజి షోలు కూడా ఇస్తున్నాం. పూర్తిగా ప్రొఫెషనల్ దృష్టే మాది" అని సమర్థించుకుంటూంది.



ఆహా వింతైన సన్నివేశం. నా మెదడులో లేసర్‌తో చెక్కిన ప్రతిబింబంలాగా ఎప్పటికీ నిలిచిపోయింది.

బ్యాంక్ డైరక్టర్లయినా అన్ని నిబంధనలు వుల్లంఘించి కోట్లాది రూపాయలు అప్పులు తీసుకుని చివరికి బ్యాంకుని దివాలా తీయించే పరిస్థితికి తెచ్చారు. వీరిమీద వుద్యోగస్తులు ఆందోళన చేబట్టారు. పోలీసు కేసులు నమోదు అయినాయి. విచారణ త్వరితగతిన...

సీన్ మారింది. బ్యాంక్ గేటు దగ్గర నినాదాలిస్తున్న వుద్యోగులు. ఆ తర్వాత డైరక్టర్ల పేర్లు తెరమీద రాసాగాయి. ఎవరూ తక్కువ బకాయిపడిలేరు. దామోదర్ శేఠ్ ఒక్కడే పన్నెండు కోట్లు బకాయి పడ్డాడట!

"నిబంధనలు తుంగలో తొక్కి..." అంటూ నిర్భయా ఛానెల్ అమ్మాయి గడగడా చదువుతోంది.

నేను భిక్షపతికేసి చూసి నవ్వాను. వాడి ముఖంలో చిన్న చిరునవ్వు. నాకు కొన్ని సంవత్సరాలక్రింద నిబంధనలగురించి మెరిట్ గురించి మాట్లాడి సిగ్గుపడేట్లు చేసిన పెద్దమనిషీ, ఆ రాజమహల్లో ఆయన నాకిచ్చిన వుపన్యాసం గుర్తుకువచ్చాయి.

పక్కవాడికి చెప్పేటందుకే నీతులు వున్నాయా అనీ సినిమా కవి పాట గుర్తుకువచ్చింది.

బీదవాడికి వుద్యోగం ఇవ్వడానికి, అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం అయిన ముడుపులు తీసుకోవడానికి ఆయన నాకెన్నో నీతులు చెప్పాడు.

డబ్బున్నవాడికి కోట్లు అప్పులు ఇచ్చి తిరిగి తీర్చకపోయినా వూరుకుండిపోయి దివాలా డిక్లేర్ చేసిన ఈ పెద్దమనిషి సిద్ధాంతాలు ఇప్పుడేమయ్యాయో మరి! వీళ్లు సంపాదించిన కోట్లు మనలాంటి సామాన్యుల కష్టార్జితపు భిక్ష అని నాకనిపించింది.

'భిక్షపతీ, కష్టపడి సంపాదించుకునే నీ జీతం రెండువేల విలువ, వీళ్లు దొంగిలించిన కోట్లకంటే ఎక్కువ. చూశావా ఆ రోజు బ్యాంకు ఉద్యోగం అంటే ఓ తీరని కల అని నిరాశపడిపోయావ్. ఇప్పుడేమయిందో చూడు!"

భిక్షపతి "మరిగంతే కద సార్ మీరు చెప్పిందే రైటు" అంటున్నాడు.

"ఇంతటితో వార్తలు సమాప్తం. మళ్లీ రేపు కలుసుకుందాం" అంటోంది ఛానెల్‌లోని చిన్నారి. ■